మనోధైర్యంతోనే లక్ష్యసాధన

ఖమ్మం ఎడ్యుకేషన్, జూలై 13: మనోధైర్యంతోనే లక్ష్యాన్ని సాధించగలరని కేయూ స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరీ ప్రొఫెసర్ వై.వెంకయ్య అన్నారు. నగరంలోని కాకతీయ యూనివర్సిటీ ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాలలో శనివారం ప్రిన్సిపల్ డాక్టర్ సీహెచ్ రవికుమార్ అధ్యక్షతన సీనియర్ విద్యార్థులకు వీడ్కోలు సమావేశం జరిగింది. ముఖ్య అతిథి వెంకయ్య మాట్లాడుతూ.. ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో క్రీడాఉపాధ్యాయుల పాత్ర కీలకమని అన్నారు. క్రీడా విద్యకు మంచి గుర్తింపు ఉందన్నారు.

నేటితో ఎప్‌సెట్ కౌన్సిలింగ్ పూర్తి

ఖమ్మం ఎడ్యుకేషన్, జూలై 13: నగరంలోని ఎస్ఆర్ అండ్ బీజీఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల కేంద్రంలో నిర్వహిస్తున్న ఎప్‌సెట్-2024 ఇంజినీరింగ్ ప్రవేశాల కౌన్సిలింగ్ ఆదివారంతో ముగియనుంది. ప్రిన్సిపాల్ జాకీరుల్లా, కోఆర్డినేటర్ డాక్టర్ ఎం సుబ్రహ్మణ్యం ఒక ప్రకటనలో ఈ విషయం తెలిపారు. శనివారం స్లాట్ బుక్ చేసుకున్న 480 మందిలో 460 మంది హాజరైనట్లు పేర్కొన్నారు. దూర ప్రాంతాల విద్యార్థులు సకాలంలో రావాలని సూచించారు.

'త్రివేణి'లో హౌస్ ఎలక్షన్స్

ఖమ్మం ఎడ్యుకేషన్, జూలై 13: నగరంలోని త్రివేణి పాఠశాలలో శనివారం హౌస్ ఎలక్షన్స్ (మాక్ పోలింగ్)ను ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ నిర్వహించారు. డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్రచౌదరి, కృష్ణవేణి-త్రివేణి విద్యాసంస్థల అధినేత యార్లగడ్డ వెంకటేశ్వరరావు, సీఆర్‌వో మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

శ్రీచైతన్య'లో వనమహోత్సవం

నగరంలోని శ్రీచైతన్య ఇంటర్నేషనల్ ఒలంపియాడ్ పాఠశాలలో శనివారం వనమహోత్సవం జరిగింది. శ్రీచైతన్య విద్యా సంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య.. మొక్కలు నాటి, పర్యావరణంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. డీజీఎం చేతన్ మాధుర్, ప్రిన్సిపాల్స్ శర్మ, నాగప్రవీణ, ఏడుకొండలు పాల్గొన్నారు.

'సర్వజ్ఞ'లో మెహందీ వేడుక

నగరంలోని సర్వజ్ఞ పాఠశాలలో శనివారం మెహందీ వేడుక జరిగింది. డైరెక్టర్ కె.నీలిమ మాట్లాడుతూ.. ఆషాఢ మాసంలో తల్లులు తమ పిల్లలకు గోరింటాకు పెట్టి మురిసిపోతుంటారని చెప్పారు. గోరింటాకుతో ఎన్నో లాభాలు ఉన్నాయన్నారు. డైరెక్టర్ రాజా వాసిరెడ్డి నాగేంద్రకుమార్, ప్రిన్సిపాల్ అరుణదీప్తి పాల్గొన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా నాకుయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఖమ్మం బ్రాంచ్-1** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **భూక్య సుజాత**, W/o : **భూక్య నవీన్**, **వయస్సు** : 28 సం॥లు, **నివాసం** : ఇ.నెం. 2-33, ఉప్పలచలక గ్రామము, కొణిజర్ల మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇప్పటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : ఖమ్మం రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, వైరా సబ్ రిజిస్ట్రారు వారి అధికార పరిధిలో, ఖమ్మం జిల్లా పరిషత్, కొణిజర్ల మండల పరిషత్, ఉప్పలచలక గ్రామ పంచాయితీలో చేరిన గుబ్బగుర్తి గ్రామ రెవెన్యూకు చెందిన నివేశన స్థలము విస్తీర్ణము చ॥గ॥ 251-17లు ఇందుకు సరియగు చ॥మీ॥ 210-00లు. అందుగల ఇ.నెం. 1-88/Bగా గల గృహము యొక్క A.C.C. నిర్మాణ వైశాల్యము. 346.75లు, **డాక్యుమెంట్ నెం. 2296/2024** గల అట్టి స్థిరాస్తి గృహసహిత నివేశన స్థలమునకు హద్దులు : **తూర్పు**: బి.సోమ్లా గారి గృహము, **పడమర** : బి.మోతి గారి ఖాళీ స్థలము, **ఉత్తరం** : బి.సోమ్లా గారి ఖాళీ స్థలము, **దక్షిణం** : గ్రామ పంచాయితీ రోడ్డు.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds
TOURS & TRAVELS

★**మహాదేవ టూర్స్: 6th నవంబర్-కార్తీక** మాసంలో కాశీ+12 క్షేత్రాలు. Ac Bus 20 స్లీపర్+20 సిట్టింగ్ 15 రోజులు. చార్‌ధాం 20th, సెప్టెంబర్ 3rd Ac. సంప్రదించండి: 9676637578.

NT-339536

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

కంపుకొడుతున్న 'కందుకూరు'

- అధ్వానంగా డ్రైనేజీలు
- రహదారులపైనే మురుగునీరు
- ఫాగింగ్ లేక తీవ్రంగా దోమల వ్యాప్తి
- ప్రబలుతున్న సీజనల్ వ్యాధులు
- జాడ లేని వైద్యశిబిరాలు
- ప్రతీ ఇంట్లో జ్వర బాధితులే

వేంసూరు, జూలై 13 : అసలే వానకాలం రెండు మూడు రోజులుగా వర్షాలు కురుస్తుండడంతో గ్రామంలోని రహదారులన్నీ బురదమయం.. దానికి తోడు డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతో మురుగునీరంతా రోడ్లపైకి వచ్చి కంపుకొడుతున్నాయి. రహదారులపై నడవాలంటే ముక్కుమూసుకోవాల్సిదే. ఇక పారిశుధ్యం అస్తవ్యస్తంగా ఉండడంతో దోమల వ్యాప్తి విపరీతంగా పెరిగి ప్రజలపై దాడులు చేస్తూ వారిని అనారోగ్యాల పాలు చేస్తున్నాయి. గతేడాది సీజనల్ వ్యాధులు, డెంగీ కేసులతో వణికిన కందుకూరు ఎస్సీకాలనీలో అధికారుల నిర్లక్ష్యంతో ఈ ఏడాది భారీగా సీజనల్ వ్యాధులు నమోదవుతున్నాయి. ప్రతీఇంట్లో జ్వరాల కేసులు నమోదువుతున్నాయి. దోమల నియంత్రణకు పంచాయతీ ఆధ్వర్యంలో ఫాగింగ్ చేయకపోవడంతో దోమల వ్యాప్తి మరింతగా పెరుగుతుందని కాలనీవాసులు వాపోతున్నారు.

బురదమయంగా మారిన రోడ్లు

జాడలేని వైద్యశిబిరాలు..

కందుకూరులో గతేడాది జ్వరాలు, డెంగీ కేసుల నమోదులో జిల్లా స్థాయిలోనే ప్రథమస్థానంలో నిలిచింది. ఆ కాలనీలో రెక్కాడితే కానీ డొక్కాడని పేద కుటుంబాలు అనేకమంది జీవనం సాగిస్తున్నారు. జ్వరాలు వస్తే మాత్రలు వేసుకోవడమమే తప్ప టెస్టులు చేయించుకోలేని పరిస్థితి కాలనీవాసులది. కాలనీవాసుల ఆరోగ్యాన్ని పట్టించుకున్నాథుడే లేకపోవడంతో ఆర్ఎంపీల వద్దకు, ప్రైవేటు వైద్యశాలకు పరుగులు తీస్తున్నారు. ఇప్పటికైనా జిల్లాస్థాయి ఉన్నతాధికారులు స్పందించి గ్రామంలో దోమల నియంత్రణ చర్యలతో పాటూ ప్రత్యేక వైద్యశిబిరాలు ఏర్పాటు చేసి సీజనల్ వ్యాధుల బారిన పడుతున్న గ్రామస్తులకు వైద్యసేవలు అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

అధ్వానంగా మురుగుకాలువలు

తప్పుడు ప్రచారానికి ఎంపీ ఖండన

ఖమ్మం, జూలై 13: తాను బీజేపీలో చేరనున్నట్లుగా తప్పుడు ప్రచారం జరుగుతున్నదని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర శనివారం ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ బీజేపీలో విలీనమవుతుందంటూ కొన్ని పత్రికలు, ఛానళ్లలో వెలువడుతున్న వార్తలు, కథనాలలో ఏమాత్రం నిజం లేదని, అవన్నీ అభూత కల్పనలని కొట్టిపారేశారు

సుదర్శన వరాహ హోమం

ఖమ్మం, జూలై 13: గురుపౌర్ణమి వేడుకల్లో భాగంగా గాంధీచౌక్ వరప్రదాత షిర్డీ సాయి మందిరంలో సాయినాథునికి అర్చకులు మూడోరోజు శనివారం పెరుగు, గోధుమలతో అభిషేకం, సుదర్శన వరాహ హోమం నిర్వహించారు. మందిరం కమిటీ చైర్మన్ డాక్టర్ వేములపల్లి వెంకటేశ్వరరావు, కార్యదర్శి అర్వపల్లి నిరంజన్, కోశాధికారి కురువెళ్ల వెంకటజగన్మోహన్‌రావు, సభ్యులు పొట్టి ప్రసాద్, కాకరపర్తి సూరి, భజన నాగేశ్వరరావు సతీసమేతంగా పాల్గొన్నారు.

నవతరానికి ఉన్నత సాంప్రదాయాలను అందించాలి

ఖమ్మం, జూలై 13: నవతరానికి ఉన్నత సాంప్రదాయాలను అందించాలని ఖమ్మం పీఠం ఆర్‌సీఎం బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ కోరారు. స్థానిక ఎస్ఎఫ్ఎస్ స్కూల్‌లో శనివారం ఉమ్మడి జిల్లా సంఘ సభ్యుల ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ.. సంఘ సభ్యులు తమ పిల్లలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని, వారికి ఉన్నత లక్ష్యాలను నిర్దేశించాలని కోరారు. నాణ్యమైన విద్యను అందించేందుకు ఖమ్మం మేత్రాసనం ద్వారా విద్యాసంస్థలను నిర్వహిస్తన్నట్లు చెప్పారు. విశ్వాసులందరికీ మేత్రాసనం ఎల్లప్పుడూ వెన్నుదన్నుగా నిలుస్తుందని అన్నారు. లేటి కమిటీ బాధ్యులు కొమ్ము ప్రసాద్, ఎం.ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఫాదర్ స్లీవప్ప, ఆలిండియా క్యాథలిక్ సంఘం ఏపీ అధ్యక్షుడు రవి పాల్గొన్నారు.

హైకోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా కూరపాటి

చింతకాని, జూలై 13: మండలంలోని ప్రోద్దుటూరు గ్రామానికి చెందిన కూరపాటి సుజాత హైకోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. సుజాత 1996 నుంచి హైకోర్టు న్యాయవాదిగా పనిచేస్తున్నారు. సుజాతను అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు అభినందించారు.

ప్రజల మధ్య విభజన చేస్తున్న రాజకీయ పార్టీలు

మధిర, జూలై 13: దేశమంటే మట్టి, మతంగా చూపించే పార్టీలు ప్రజల మధ్య విభజన రాజకీయాలు చేస్తున్నాయని ఏఐపీకేఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జీ వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం పట్టణంలో పీవైఎల్ రాజకీయ శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి. కార్యకర్త మంలో ఆయన మాట్లాడుతూ దేశ జనాభాలో దాదాపు 35 శాతంగా ఉన్న యువతకు విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు చూపకుండా మద్యం, మతం, మాదక ద్రవ్యాల ఉచ్చులో బిగిస్తున్నారన్నారు. తొలుత పీవైఎల్ రాష్ట్ర అధ్యక్షుడు కేఎస్ ప్రదీప్ జెండాను ఆవిష్కరించగా, అమరవీరుల సంతాపాన్ని పీవైఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీ అజయ్ ప్రవేశపెట్టగా రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపం తెలిపారు. కార్యక్రమంలో నాయకులు కేజీ రాంచందర్, ఎం.రవికుమార్, సీవై పుల్లయ్య, కంకణాల అర్జునరావు, ప్రతాప్, ఎస్‌వీ రాకేష్, వాసం బుచ్చిరాజు, ప్రేమ్‌సింగ్, జే.భరత్, మందా సురేష్, కురుసా రామకృష్ణ, భూషణవేణి కృష్ణ, అనీష్, నవీన్ పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు పంపిణీ

ఎర్రుపాలెం, జూలై 13: మండలంలోని తెల్లపాలెం గ్రామానికి చెందిన వాగదాని శిరీషకు సీఎంఆర్ఎఫ్ నుంచి మంజూరైన రూ.60 వేలు చెక్కును శనివారం ఎర్రుపాలెం సొసైటీ వైస్‌చైర్మన్ కడియం శ్రీనివాసరావు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు దేవరకొండ రాజీవ్‌గాంధీ, మేరీ చెన్నయ్య, తలపురెడ్డి జగన్మోహన్‌రెడ్డి, వగదాని శంకర్, బట్ట భద్రయ్య, సాలిక వెంకటేశ్వర్లు, పాముల వెంకట్రామయ్య, బండారు వేలాద్రి, ఎర్రమల కృష్ణారెడ్డి, మారుతి, హనుమంతు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని మంత్రికి వినతి

మంత్రి తుమ్మలకు వినతిపత్రం ఇస్తున్న గోళ్ల చంద్రకళ

ఖమ్మం, జూలై 13: నగరంలోని 25వ డివిజన్‌లోని సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శనివారం మున్సిపల్ కార్పొరేషన్‌లో జరిగిన సమీక్ష సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వరావుకు కార్పొరేటర్ గోళ్ళ చంద్రకళ వినతిపత్రం ఇచ్చారు. పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు.

ఆటో డ్రైవర్ నిజాయితీ

మామిళ్లగూడెం, జూలై 13: తన ఆటోలో దొరికిన సెల్ ఫోన్‌ను ఆ డ్రైవర్ పోలీసుల ద్వారా సొంతదారుకు అప్పగించి, తన నిజాయితీని చాటుకున్నాడు. ట్రాఫిక్ ఏఎస్ఐ అమీర్ అలి తెలిపిన వివరాలు.. ఖమ్మం రూరల్ మండలంలోని శ్రీసిటీ వద్ద ఓ ప్రయాణికురాలు(శిరీష) ఆటో ఎక్కారు. ఖమ్మం పాత బస్టాండ్ సమీపంలోని మయూరి సెంటర్ వద్ద ఆటో దిగారు. కొద్దిసేపటి తర్వాత, తన సెల్ ఫోన్‌ను ఆటోలోనే మర్చిపోయినట్లుగా గ్రహించారు. అక్కడే ట్రాఫిక్ విధుల్లో ఉన్న ఏఎస్ఐ అమీర్ అలి, కానిస్టేబుళ్లు జి.శ్రీనివాస్, దేవేందర్ వద్దకు వెళ్లి విషయం చెప్పారు. వారు వెంటనే తమ ఫోన్ నుంచి ఆమె ఫోన్ నంబర్‌కు కాల్ చేశారు. ఆటోడ్రైవర్ కృష్ణారావు ఫోన్ లిఫ్ట్ చేసి విషయం చెప్పారు. తన ఆటోలోనే ఫోన్ ఉన్నదంటూ, అతడు దానిని తీసుకొచ్చి పోలీసుల ద్వారా ఆ ప్రయాణికురాలికి అప్పగించాడు. వెంటనే స్పందించిన ట్రాఫిక్ పోలీసులకు, నిజాయితీ చాటుకున్న ఆటో డ్రైవర్ కృష్ణారావుకు ఆ ప్రయాణికురాలు కృతజ్ఞతలు తెలిపారు. ఆ ఆటో డ్రైవర్‌ను పోలీసులు అభినందించారు. ట్రాఫిక్ పోలీసులను ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు, సీఐ మోహన్ బాబు ప్రశంసించారు.

విజయవాడ - భద్రాచలం రోడ్డు ప్యాసింజర్ రైలు పునరుద్ధరణ

కారేపల్లి, జూలై 13 : విజయవాడ- భద్రాచలం రోడ్డు ప్యాసింజర్ రైలును దక్షిణ మధ్య రైల్వే పునరుద్ధరించినట్లు కారేపల్లి స్టేషన్ అభివృద్ధి కమిటీ సభ్యులు తురక నారాయణ తెలిపారు. శనివారం విజయవాడ ప్యాసింజర్ కారేపల్లి రైల్వేస్టేషన్‌లో ఆగిన సందర్భంగా రైల్వే అధికారులకు, బీజేపీ నేత తాండ్ర వినోదరావుకు కృతజ్ఞతలు తెలిపారు. డోర్నకల్ భద్రాచలం రోడ్డు కొత్తగూడెం రైల్వేమార్గంలో రైళ్లను, కారేపల్లి రైల్వేస్టేషన్‌లో టికెట్ బుకింగ్ కౌంటర్‌ను పునరుద్ధరించాలని కోరుతూ తురక నారాయణ పలుమార్లు రైల్వే అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన అధికారులు విజయవాడ ప్యాసింజర్‌ను పునరుద్ధరించినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు వడ్డే తిరుపతిరావు, మేకల మల్లేశ్, మాన్‌సింగ్, తురక రవి, పెద్దమ్మ, శ్రీకాంత్, తురక రాజా, గంగరబోయిన విక్రమ్, బాణోతు రానా, బోళ్ల అశోక్, తురక కోటి, గ్రామస్తులు పాల్గొన్నారు.

విశ్వశాంతిలో వనమహోత్సవం

సత్తుపల్లి, జూలై 13 : అంతరించిపోతున్న వనాలకు ప్రాణం పోయడం ద్వారా మన కోసం, మన భవిష్యత్ తరాల కోసం పుడమితల్లికి ఆకుపచ్చ వైభవం తీసుకురావడమే వనమహోత్సవమని ఆశ స్వచ్ఛంధ సంస్థ వ్యవస్థాపకులు, కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ అన్నారు. శనివారం స్థానిక విశ్వశాంతి విద్యాలయంలో జరిగిన వనమహోత్సవాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అనాధిగా వృక్షాలను దైవంగా ఆరాధించే సంస్కృతి మనదని, ఇప్పటికే దేవాలయాల్లో పారిజాతం, దేవదారు, వేప, మర్రి, రావి, తదితర వృక్షాలను దైవంగా భావించి పూజిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పసుపులేటి నాగేశ్వరరావు, యాజమాన్యం నరుకుళ్ల సత్యనారాయణ, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్‌ను కలిసిన బాల్‌బ్యాడ్మింటన్ క్రీడాకారులు

స్పోర్ట్స్ చైర్మన్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న క్రీడాకారులు

బోనకల్లు, జూలై 13: రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ ఆర్ శివసేనారెడ్డిని శనివారం అంతర్జాతీయ బాల్‌బ్యాడ్మింటన్ క్రీడాకారులు హైదరాబాద్‌లోని అజగర్ గచ్చిబౌలీ స్టేడియంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు. రాష్ట్రంలో బాల్ బ్యాడ్మింటన్ క్రీడకు ఉన్న సమస్యలను ఆయనకు వివరించగా ఆయన సానుకూలంగా స్పందించారు. శివసేనారెడ్డిని కలిసిన వారిలో క్రీడాకారులు భూక్యా ఉమా, ప్రియాంక ఉన్నారు.

జల్లేపల్లిని సందర్శించిన అధికారులు

విషజ్వరాలపై సమగ్రంగా క్షేత్రస్థాయి పరిశీలన
పారిశుధ్య పనులపై పీఆర్ అధికారులకు నివేదిక
'నమస్తే తెలంగాణ' కథనానికి స్పందన

తిరుమలాయపాలెం, జూలై 13: విషజ్వరాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న జల్లేపల్లి గ్రామాన్ని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆదేశాల మేరకు శనివారం డిప్యూటీ డీఎంహెచ్‌వో సైదులు, జిల్లా మలేరియా అధికారి లక్ష్మీనారాయణ, జడ్పీటీసీ బెల్లం శ్రీనివాసరావు, వైద్య, పంచాయతీరాజ్‌అధికారులు, సిబ్బంది సందర్శించారు. 'జల్లేపల్లిలో తగ్గని విషజ్వరాలు - సతమతమవుతున్న ప్రజలు' అనే శీర్షికన శనివారం ప్రచురితమైంది. స్పందించిన జిల్లా, మండల అధికారులు జల్లేపల్లి గ్రామాన్ని సందర్శించి విషజ్వరాలకు కారణాలను క్షేతస్థాయిలో పరిశీలించారు. పారిశుధ్య లోపం వల్లే ప్రజలు జ్వరాల బారీన పడుతున్నట్లు అధికారులు తెలిపారు. గ్రామంలో చేపట్టాల్సిన పారిశుధ్య పనులపై పంచాయతీరాజ్ అధికారులకు నివేదిక అందజేశారు. ఇళ్ల మధ్యలో ఉన్న పాత బావుల వద్ద నీటి గుంతలు, సైడు కాల్వలు లేక నీరు నిలిచిన వీధులను గుర్తించారు. కొన్ని వీధుదుల్లో బ్లీచింగ్, దోమల నివారణ మందులు స్ప్రేచేశారు. కార్యక్రమంలో తిరుమలాయపాలెం వైద్యాధికారి రామారావు, బొల్లికొండ శ్రీనివాసరావు, ఎంపీవో రాజేశ్వరీ, హెచ్ఈవో నరేష్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఆరోగ్య ఉపకేంద్రంలో సమీక్షా సమావేశం నిర్వహిస్తున్న అధికారులు

జల్లేపల్లిలో సైడు కాల్వల్లో దోమల నివారణ మందు చల్లుతున్న వైద్య సిబ్బంది

జమలాపురం ఆలయంలో ప్రత్యేక పూజలు

ఎర్రుపాలెం, జూలై 13: తెలంగాణ తిరుపతిగా పేరుగాంచిన జమలాపురం శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజామున మంగళవాయిదాల నడుమ ఆలయ తలుపులు తెరిచి అర్చకులు పూజలు చేసి స్వామివారికి పంచామృతాలతో సర్వాంగాభిషేకం నిర్వహించారు. అభిషేకం అనంతరం స్వామివారికి పట్టువస్త్రాలు ధరింపచేసి ప్రత్యేక అలంకరణలతో భక్తులకు దర్శనం కల్పించారు. మహిళా భక్తులు పాలపొంగళ్లు తయారు చేసి స్వామివారికి నివేదించారు. కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి కొత్తూరు జగన్మోహన్‌రావు, ఆలయ పర్యవేక్షకుడు బీ.శ్రీనివాస్, ముఖ్యఅర్చకులు విజయదేవశర్మ, సుదర్శనశాస్త్రి, సీనియర్ అసిస్టెంట్ కే.విజయకుమారి, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

బాలికలు ప్రభుత్వం అందించే సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలి
డీఈవో సోమశేఖరశర్మ

ఎర్రుపాలెం, జూలై 13: రాష్ట్ర ప్రభుత్వం బాలికలకు అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని మంచిగా చదివి అత్యున్నత స్థాయిలో రాణిస్తూ దేశాభివృద్ధిలో కీలకం కావాలని జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖరశర్మ సూచించారు. శనివారం ఎర్రుపాలెం కేజీబీవీ పాఠశాలను సందర్శించి విద్యార్థినులకు గణితం, ఫిజిక్స్ పాఠాలను బోధించారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో రాణించాలంటే ఫిజిక్స్ గణితాలపై చక్కని పట్టు సాధించాలని సూచించారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు, ఎస్ఓలతో మాట్లాడి పాఠశాల సౌకర్యాలు గురించి తెలుసుకున్నారు. పాఠశాలలో అదనంగా ఉన్న ఫర్నీచర్‌ను అవసరమైన పాఠశాలకు తరలించాలని ఎస్ఓకు సూచించారు. పాఠశాల సివిల్ కాంట్రాక్టర్‌తో మూడురోజుల్లో పెండింగ్ పనులన్నీ పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎంఈవో వై.ప్రభాకర్ పాల్గొన్నారు.

విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్న డీఈవో

చిన్నారులకు ఉచితంగా గుండె పరీక్షలు

చిన్నారులకు స్నాక్స్ అందిస్తున్న వైద్యులు

ఖమ్మం సిటీ, జూలై 13: లయన్స్ క్లబ్ ఆఫ్ ఖమ్మం ఆధ్వర్యంలో నగరంలోని అభయ హాస్పిటల్‌లో దాదాపు 60 మంది చిన్నారులకు కూరపాటి పిల్లల ఆసుపత్రి, అభయ హాస్పిటల్ వైద్యులు గుండె, ఇతర వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. వారికి స్నాక్స్ అందించారు. గుండె వైద్య నిపుణుడు డాక్టర్ రాజేష్, పిల్లల వైద్య నిపుణుడు డాక్టర్ కూరపాటి ప్రదీప్, లయన్స్ క్లబ్ ఖమ్మం అధ్యక్షుడు డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావు, సెక్రెటరీ గెల్లా శ్రీరామ్, ట్రెజరర్ గోవిందరావు, పీఎంజేఎఫ్ డాక్టర్ రాఘవరెడ్డి, సభ్యులు కూరపాటి వెంకటేశ్వర్లు, విశ్వేశ్వరరావు, జనార్ధన్‌రావు పాల్గొన్నారు.

'బేబీమూన్'లో ఫుడ్ ఫెస్టివల్

ఖమ్మం ఎడ్యుకేషన్, జూలై 13: నగరంలోని బేబీ మూన్ పాఠశాలలో బేబీమూన్ యంగ్ విజ్ ఫెస్ట్-2024 పేరుతో ఉత్తర, దక్షిత భారతీయ ఫుడ్ ఫెస్టివల్ శనివారం జరిగింది. విద్యార్థుల తల్లిదండ్రులు తయారుచేసిన వంటకాలను ఆహూతులు రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఎల్‌కేజీ, యూకేజీ, ఫస్ట్ క్లాస్ చిన్నారులు చెఫ్‌ల వేషధారణతో అలరించారు. పాఠశాల చైర్మన్ కేసా వీరన్న, వైస్ చైర్‌పర్సన్ కేసా సుగుణ, డైరెక్టర్ కేసా భాస్కర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఫుడ్ స్టాల్‌ను పరిశీలిస్తున్న న్యాయ నిర్ణేతలు

కులమతాలకు అతీతంగా మొహర్రం వేడుకలు

కారేపల్లి, జూలై 13 : మండలంలో మొహర్రం వేడుకలను కులమతాలకు అతీతంగా నిర్వహిస్తున్నారు. పేరుపల్లి, గాజులతండాలో 10 రోజులుగా జరుపుతున్నారు. శనివారం పేరుపల్లిలో పీర్లను ఊరేగించారు. కులమతాలకు అతీతంగా పీర్లను కొలిచికానుకలు సమర్పించారు. మొహర్రం రోజు 17వ తేదీన అగ్నిగుండం నిర్వహించారు.

విజ్ఞానయాత్రకెళ్లిన మోడల్ స్కూల్ విద్యార్థులు

కారేపల్లి, జూలై 13 : తెలంగాణ మోడల్ స్కూల్ కారేపల్లి విద్యార్థులు శనివారం విజ్ఞాన యాత్రకు తరలివెళ్లారు. ఇందులో భాగంగా ఖమ్మం పాలశీతల కేంద్రం, వెలుగుమట్ల బటనికల్ గార్డెన్, లకారంట్యాంక్‌బండ్‌లను సందర్శించి వాటి పని విధానం, వాటివల్ల ప్రయోజనాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మొహమ్మద్ అక్తార్ మాట్లాడుతూ తరగతిగదిలో పుస్తక జ్ఞానంతోపాటూ సమాజం, పరిసరాల పరిశీలన ద్వారా సంపాదించే విజ్ఞానం ఎంతో మేలు చేస్తుందన్నారు.

'రాయల'కు బీఆర్ఎస్ నాయకుల నివాళి

వేంసూరు, జూలై 13 : సీనియర్ నాయకుడు రాయల సత్యనారాయణ ఇటీవల మృతిచెందడంతో ఆయన దశదిన కర్మను శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొని రాయల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. నివాళులర్పించిన వారిలో ఎంపీపీ పగుట్ల వెంకటేశ్వరరావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాల వెంకటరెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ గొర్ల సంజీవరెడ్డి, మాజీసీడీసీ డైరెక్టర్ పుచ్చకాయల శంకర్‌రెడ్డి, భీమవరం ఎంపీటీసీ రాంబాబు, నాయకులు దొడ్డ వెంకటకృష్ణారెడ్డి, ప్రైవేటు డిగ్రీ కళాశా